
# హనీమూన్

## పురాణం సుబ్రహ్మణ్యశర్మ



స్నేహితుల్తోటి ప్రయాణం చేయడం ఓ సరదా. రాజు, భగవాన్లు, సూర్యం వీళ్ళంతా విజయవాడ స్టేషన్లో ఈస్టుకోస్టు మైముకి నన్ను రమ్మని చెప్పి వాళ్ళంతా వూర్లోకి వెళ్ళారు. భగవాన్లు మీక్కూడా మేం టికెట్టు తీసుకుంటాం- స్టేషన్లో మాకిచ్చేద్దురుగాని పైకం అన్నారు. నాకు లోపల చిన్న పిల్లవాడికున్నంత సంతోషంగా వుంది.


నాకు వైజాగ్ వెళ్ళవలసిన పని వుంది. అసలు నాకు విశాఖపట్నం వెళ్ళడం అంటే చాలా సరదా- వెళ్ళినపుడల్లా ఆ వూరు ఎలా మారిపోయిందో ఎన్ని షోకులు చేసుకుందో గమనించడం నాకు హాబీ. అలా సముద్రంకేసి చూస్తూ కూచుంటే ఎంతో హాయిగా వుంటుంది. ఆ వీధుల్లోంచి నడుస్తూంటే ఎన్నో సంగతులు జ్ఞాపకం వస్తాయి. డబ్బులు లేక మైళ్ళకు మైళ్ళు కాలినడకన నడవడం, నడుస్తూ ఏదో ఓ పుస్తకం చదివే అలవాటు- రీడింగ్ రూమ్‌కి వెళ్ళి కేరమ్స్ ఆడటాలు- అక్కడ చదరంగం ఆడేవాళ్ళ వెనుకనుంచి ఆటను చూసి ఉత్సాహపడటాలు- టిక్కెట్ లేకుండా నాటకశాలలోకి దూరడాలు- ఒకే సిగరెట్టు యిద్దరం

కాల్చుకున్న రోజులు- కాఫీ తాగడానికి కూడా డబ్బులు సరిగా లేక కోరికను చంపుకున్న రోజులు అన్నీ గుర్తుకు వస్తాయి. కె. జి. హెచ్‌లో ఓ. పి. గేటు నుంచి పైకి ఎక్కగానే మళ్ళీ నేల తగలడం యిప్పటికీ ఎప్పటికీ ఆశ్చర్యం గానే వుంటుంది. మహారాణీపేట బీచ్చి, టౌను హాలు దగ్గర బీచ్ ఎంత పరిచయ మైనవిగా కనిపిస్తాయంటే- అవి మన్ని పలకరించి మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. ఆడదానికి ఎత్తుపల్లాలే అందం. విశాఖపట్నానికి కూడా అంతే- మనకిష్టమైన పుస్తకాన్ని మళ్ళీ మళ్ళీ చదువుకుంటున్నట్లు వుంటుంది విశాఖకు వెళ్ళడం. మనం ఏ వూరినైనా ప్రేమిస్తే ఆ వూరితో ఏవూరూ సమానం కాదని అనిపిస్తుంది. అలనాడెప్పుడో నాకు పెళ్ళయిన కొత్తలో పెళ్ళాం చేయి పుచ్చుగుని బీచ్‌లో తిరుగుతూ సముద్రంతో ఆడుకోవడం నాకింకా గుర్తుంది. వేసంకాలం కన్నతల్లి కడుపులా విశాఖపట్నం ఎంతో చల్లగా వుంటుంది. విశాఖదేవుడు ఎక్కడున్నాడో తెలీదుగాని విశాఖపట్నంలో మాత్రం దేవుడున్నాడు. అక్కడి జనం మాట్లాడు కుంటూ వుంటే వినడానికి భాష 'సింగ్ సాంగ్'గా వుంటుంది.

విశాఖ వూహల్లో తేలిపోతూ విజయవాడ స్టేషన్లో భగవాన్లుని కలుసుకోగానే మనం రాజమండ్రిలో దిగుతున్నాం అని అతను ఉత్సాహంగా చెప్పాడు. రేపు యిదే బండిలో ఈస్ట్ కోస్ట్‌లో వైజాగ్ వెళ్తాం రాజమండ్రి నుంచి అన్నాడు. 'రైటో' అన్నాన్నేను. భగవాన్లు మాకు చిన్న హితోపదేశం చేశాడు. వాల్తేరుకి ముప్పై రూపాయిలు టికెట్టు అనుకోండి. టికెట్టు వాల్తేరుకి కొనుక్కుని రాజమండ్రిలో బ్రేక్‌జర్నీ చేస్తే నలుగురికి నాలుగు మూళ్ళు పన్నెండు రూపాయిలు మిగుల్తాయని- మనీ ఎందుకు వేస్ట్ చేయడం, రాజమండ్రికి టికెట్టు కొంటే మళ్ళీ రేపు రాజమండ్రి నుంచి వాల్తేరుకు తీసుకుంటే తలా ఒకరికి మూడు రూపాయిలు చొప్పున వేస్టవుతుందని లెక్కలు చెప్పాడు. విస్కీలో ముంచినా షోడాలో ముంచినా నీదే భారం అని వూరుకున్నాం. అసలు మనవంతా రాజమండ్రికి ఎందుకు వెళ్తున్నామో నాకు సరిగా తెలియలేదు. అక్కడ 'నవ్వు' అని ఒక కామన్ ఫ్రెండున్నాడు. ఆ నవ్వుగారు స్నేహితుల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తాడు. విశాఖపట్నం వెళ్తూ దారిలో దిగితే అతను సంతోషిస్తాడు అని మాకందరకూ తెలుసు. గోదావరిలో స్నానం చెయ్యవచ్చు. రాజమండ్రి పురవీధుల్లో చెట్టాపట్టాలేసుకు తిరగవచ్చు. ఇంకేం కావాలి? విశాఖపట్నం ఎంత



రాయడం కష్టమని చెప్పాడు శ్రీ శ్రీ. సింపుల్గా పిల్లల్లా బొమ్మలు వేయడం చాలా కష్టం అన్నాడు పికాసో. నేనంటున్నాను చారు పెట్టడం అనేది వచ్చునో రాదో నాలికమీద వేసుకుని చెప్పవచ్చు. లడ్డూ చేయడం కాని జిలేబి చేయడం కాని గొప్పకాదు. సింపుల్గా చారు పెట్టడం గొప్ప కష్టం. ధనియాలపొడి చారుకి శ్రేష్టం. చారుపొడి అని పొళ్ళు అమ్మేవాళ్ళు పొట్లాలు చేసి అమ్ముతూవుంటారు. అలాటి పొడుముల్తో చారు కాస్తే అది బద్ధకస్థుల వంట అనిపించు గుంటుంది. మన చారుపొడి మనం రోట్లో దంచుకుని తయారు చేసుకోవాలి. జలుబు చేసినపుడు మిరియాలచారు ఒక గ్లాసుడు తాగితే- ఆ ఘాటుకి ఆ రుచికి జలుబు దేవత కాళ్ళమీద పడి దాసోహమనాల్సిందే-' అని ఆయాసపడ్డాడు ఉద్వేగంతో. డాక్టరు భగవాన్లకి లూప్ పడిందని గ్రహించేసి- 'చారు వుండగా మళ్ళీ యీ పప్పు చారేవిటి గురూ- కాస్త విశదీకరించు' అని గిల్లాడు. భగవాన్లు గట్టిగా గాలి పీల్చి వదిలాడు. వదిలి 'ఆల్ రైట్. పప్పుచారు గురించి అడిగారు. ఆ తర్వాత పప్పు పులుసు గురించి వుల్లిపాయ పులుసుగురించీ అడుగుతారు. కాదేదీ కవితకనర్హం అన్నట్లు యివన్నీ తినడానికి అర్హమైనవే-లోకోభిన్నరుచిః అని చెప్పిన వాళ్ళు తిండిని దృష్టిలో పెట్టుకునే యీ సుభాషితం వదిలి వుంటారు. కాని, చారు చారే- పప్పుచారుకి చారుకుండే స్టేటస్, గొప్పతనం లేదు. హోటలు వాళ్ళు చారుని రసం అంటారు అమర్యాదగా. హోటల్లో పప్పుచారు గాని పులుసుగాని చేస్తారా? చెయ్యరు. కొత్తగా పెళ్ళయిన వాళ్ళు కొత్త కాపురంలో బంగాళా దుంపల వేపుడు, వుల్లిపాయల పులుసు, పప్పు చారు చేసుకుంటారు గాని వుత్తి చారు కాచు కోరు. మనింటికి పెద్దవాళ్ళెవరైనా వచ్చినపుడు పులుసుతోపాటు చారు కూడా చేస్తారు. చారు యీడ్సు టు ది డిగ్నిటీ ఆఫ్ భోజనమ్. కాని యిటీవల అంటే చాలా కాలం నుంచి సాంబారు వచ్చి పులుసుని ఆవలకు తోసి తెలుగు భోజన ప్రియుల్ని దుఃఖ సముద్రం లోకి నెట్టింది. 'సాంబారులో రకరకాల కూర ముక్కలు మన డైలీ పేపర్లో న్యూస్ అయిటమ్స్లా వుం టాయి. తదితర కూరలన్నీ' యధానదీనా మహ ఓంబు వేగా స్సముద్రమేవాభిముఖా ద్రవంతి' అన్నట్లు సాంబారన్నంలో కలిసి తమ వ్యక్తిత్వాన్ని కోల్పోతాయి. అలాటి వేడి వేడి సాంబారులో




వంజుకుందుకు అప్పడమ్సు వేస్తారు. ఈ అప్పడాలు బయటషాపుల్లో అమ్ము తారు. ఈ అప్పడాలు అదోరకం చేపల వాసన కూడా వేస్తాయి. కొంతమంది చారులో భద్రంగా పాత వస్త్రంలో మూటగట్టిన రొయ్యపొట్టుని కలుపుతారు. దాని సారం యిందులోకి దిగడం వలన ఆ చారుకి అమిత మైన రుచి వచ్చి ప్రజలు దాని కోసం కొట్టుకునే వారట. జ్వరం వచ్చిన వాళ్ళకు చారే ప్రాణా ధారం. చారు వేసే పథ్యం పెడతారు.


పప్పుచార్లూ పప్పులుసుల్లూ వీటిది సెకండ్ వైఫ్ స్టేటస్సే గాని పట్టమహిషి స్టేటస్ వీటికి రాదు. 'చారుతులసీ దళధామ అన్నారిందుకే' అన్నట్లు చారు లెక్చర్ భగవాన్లు ముగించి మరో సిగరెట్ ముట్టించాడు- అతను ఒక్కొక్క సిగరెట్టే కొని కాలుస్తాడు. అలా- ప్రతి సిగరెట్ కోసం నిరీక్షించ డంలో వాయిదాల పద్ధతిలో లవ్ చేస్తున్నంత ఆనందంగా వుంటుందిట. సిగరెట్ పెట్టె పెట్టె అంతా జేబులో వుంటే విరహం వుండదు గనక- ఆ సిగరెట్కి వాల్యూ వుండదన్నాడు. తన వుపన్యాసాన్ని ముగించే ముందు మరో విలవైన సంగతి గుర్తు చేశాడు భగవాన్లు. చారుగాని పులుసుగాని మజ్జిగ పులుసుగాని పోచేందుకు సత్తుగిన్నె ప్రధానంగా కొంపలో వుండాలి. సత్తుగిన్నె లేకపోతే రాచిప్ప చారు కాచడానికి శ్రేష్ఠమైనది. రాచిప్ప, సత్తుగిన్నె లేకపోతే అథవా కుండ అయినా వాడాలి వంటకి. అంతేగాని- స్టీలుగిన్నెల్లో యింతమాత్రం చారు కాచడానికి వీల్లేదు. చారులో చింతపండు పిసికి స్కేటరు దుగా పడెయ్యకూడదు. చింతపండును ముద్ద చేసి రాచిప్ప అడుగున డ్రాప్ చెయ్యాలి. అది వుడుకుతున్నపుడు చింతపండు సారమ్ చారు లోకి దిగాలిగాని చింతపండు కాదు. చారుకి చింతపండు ఆత్మ- అందులోకి వుప్పు వేసే టప్పుడు వేసేవారికి తినేవారి పట్ల భక్తి శద్ధ లుండాలి. చారులో బెల్లం ముక్కకి పట్టిన యోగం యీజీవుడికి సంసారంతో వుండే యోగానుబంధంలాటిది. కృష్ణా జిల్లావారు పులి మీద పుట్రలా యీచారుమీద వులవచారని మరోటి తెచ్చారు. దాని విషయం మరో మాటు చెప్తాను-' అని కళ్ళు మూసుకున్నాడు భగవాన్లు.

ఎవరి దగ్గర్నుంచేనా అతనికి డబ్బు రావలసి వుంటే- దానికొక లింకు ముందుగానే తయారు చేసి ఆ ప్లాను ప్రకారం అంతా జరగాలను కుంటాడు. ఇప్పుడు విజయవాడలో ఒకరతనికి ఓ రెండు వంద లివ్వాలనుకోండి. దాని గురించి భగవాన్లు ప్లానింగు క్రమం యిలా వుంటుంది. ముందుగా విజయవాడ మీరు వెళ్తున్నారను కోండి. అక్కడ వోషాపు ఆసామీ అడ్రసిచ్చి అక్కడ్నుంచి తనతో ఫోన్లో మాట్లాడమం టాడు. ఆ ఆసామీ దగ్గర వంద తీసుకుని తనకు రావలసిన చోట రెండు వందలూ వసూలు చేసుకుని- అవి చిట్ ఫండ్ కంపెనీలో కట్టి, ఆ చిట్ఫండ్ తక్కువకు పాడి ఆ చెక్కు తీసుకుని తనకు వైజాగ్లో అందజేయమంటాడు. వైజా గ్లో ఆ సమయానికి ఆఫీస్ డ్యూటీ వేసు కుంటానంటాడు. ఆఫీస్ డ్యూటీ ఎందు

నావల్ల వచ్చింది గనుక యీ నష్టం అంతా నా మీద వేసుగుంటాను అని అన్నాడు. అలా వీల్లేదు జరిగిందేదో జరిగిపోయింది- లెటజ్ షేర్ ది లాస్ అనుకున్నాం. లాభం గూబల్లో కొచ్చిందంటారిలాటి దాన్నే. అసలు రాజమండ్రిలో ఎందుకు దిగాల్సి వచ్చిందో తరవాత భగవాన్లు చెప్పాడు- 'నవ్వ'గారు బట్టల షాపులో చవగ్గా బట్టలిప్పిస్తారు. ఆయన్తో వెళ్ళి కొంటే ఓ వి. ఐ. పి. సూట్‌కేస్ లాటిదానిలో యాభై అన్నా మిగుల్తుందట. ఓరి నీ అసాధ్యం కూలా అనుకున్నా. నాలుగు రూపాయిలు కలిసొస్తాయంటే శ్రమపడి అయినా కూడదీసుకోవాలి అని భగవాన్లు తాపత్రయపడతాడు. వామనుడి దగ్గర బలిచక్రవర్తిలా వుండాలి కాని హిరణ్యాకశిపుడి దగ్గర చండామార్కుల వారిలా వుండకూడదనేది మా అభిప్రాయం. అతనికివేమీ పట్టవు.

ఓసారి భగవాన్లు నాకు 'టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ వైజాగ్‌నుంచి ఫోన్ చేయించాడు'- తాను మద్రాసు మెయిల్లో వస్తున్నాడట. సూర్యారావుపేటలో వాళ్ళవదినగారింట్లో స్టీలు కేరియర్ వుందిట. ఆ కేరియర్‌లో అన్నం పెట్టించి స్టేషన్‌కి పట్టుకొచ్చి తనకందిస్తే భోజనం ప్రాబ్లం సాల్వ్యయిపోతుందిట. విజయవాడ స్టేషన్లో మద్రాసు మెయిలుకి మీల్సు ఏర్పాటు వుంది. బండిలోకి మీల్సు తెప్పించుకోవచ్చు. లేదా శాకాహార భోజన ఫలహారశాలలోకి వెళ్ళి తినెయ్యవచ్చు. 'తన భోజనం ఏర్పాట్ల గురించి మనల్ని నరక బాధ' పెట్టకూడదని అతనికి తట్టదు. అతను ఎదగలేదు. అతని తీరు అంతేనని ఎలా సరిపెట్టుకోడం?

ఎవరింటికేనా భోజనానికి వెళ్ళినపుడు 'వంటిలా తగలేశారేవిటి? ఈ కూర యిలా వుండకూడదు. ఆనపకాయ కూర పాలు పోసి ఆవ పెట్టి వండాలా! నిమ్మకాయ రసం పిండి పోపు పెట్టి వదిలేయచ్చా? అరటికాయ ముద్దకూర రెండు రకాలు- నన్నడగండి నేను చెబుతాను అని ఆ యింటి ఇల్లాలుని బెదరకొట్టేస్తాడు. 'అన్నం యిలా చిమిడిందేవిటి? గంజివార్చుక్కర్లేదా?- పులుసులో యింత బెల్లం ముక్క వేసి వూరుకోకూడదు. చారతో రెండు చారలు పంచదార కూడా వెయ్యాలి. పులుసులో ఎప్పుడూ ఆనపకాయగాని గుమ్మడికాయగాని పెద్ద ముక్కలు తరిగి వెయ్యాలి. బెండకాయ వంకాయ కాయ రెండు ముక్కలు చేసి వేయొచ్చు. ఫరవాలేదు. డాల్డాతో పోపులు




పెట్టకూడదు. పెడితే శుద్ధనెయ్యితో పెట్టాలి. లేకపోతే- మంచినూనె పనికి వస్తుంది. వేరుశనగనూనె వాడితే వంటంతా తగలడుతుంది. పైగా దురదలు. సామర్లకోట చాయపప్పు నూనె చేతిమీదకి మనిషికీ కూడా శ్రేష్ఠం. గెస్టుల్ని పిలిచినప్పుడు ముందు అన్నం వండి వార్చేసి వుంచకూడదు. వాళ్ళు యిలా రాగానే ఎసట్లో బియ్యం పోస్తే వుడుకుడుకు అన్నం వడ్డించవచ్చు. అన్నం ఎప్పుడూ వేడిగా వుండాలి. పదార్థాలు చల్లారిపోకూడదు. వంటకి ఏవి రూల్సో జర్నలిజానికి అవే రూల్సు." యిలా సాగుతూవుంటుంది భగవాన్లు భోజన ప్రసంగం.

అతను కిల్లీ వేస్తాడు. కొట్టుకి వెళ్ళి వాడి డబ్బాల మీద కలియబడిపోయి తనకి తనే సున్నం రాసుగుని తనకి తనే కిల్లీకట్టుగుంటాడు. భగవాన్లుని చూడగానే బడ్డీకొట్టువాడు సేల్సు ట్యాక్సు వాళ్లని చూసి షావుకార్లు తడబడినట్లు తడబడిపోతాడు. అప్పుడప్పుడు బడ్డీ కొట్టువాడికి కిల్లీ కట్టడంపై కిల్లీ లెక్చర్సు యిస్తాడు. అసలు కిల్లీ అనే మాట తెలుగు కాదు సంస్కృతం కాదు హిందీ కాదు. తమిళం. తమిళంలోంచి వచ్చిన కిల్లీ తెలుగువారి సొత్తయిపోయింది. కిల్లీలు వెయ్యడం అంటారు. వెయ్యడం అంటే ఆ క్రియాపదం అలా యేడ్చింది. బెంగాలీవాడు సిగరెట్ ఖాబో, జల్ ఖాబో, పాన్ ఖాబో అంటాడు. నీటిని తాగమనకుండా తినమంటాడు. సిగరెట్‌ని త్రాగడం అనడు. తినమంటాడు. ఇలా భగవాన్లు బడ్డీ కొట్టువాడిని బెదిరించేశాడు. జ్ఞానాన్ని జనాన్ని బెదిరించడానికి వుపయోగించవచ్చని భగవాన్లు ఎన్నోసార్లు రుజువుచేశాడు.

అంతెందుకు? ఒళ్ళమ్ముకునే ఆడమనిషి దగ్గరకెళ్ళి ఆవిడకు సైగలు పాటలు పాడి వినిపించి చివాట్లు తిన్నాడని ఆ రోజు పార్టీలో వున్న ఓ ముఖ్యపాత్రధారి చెప్పాడట! కాలం అనేది సరసుని కంటె సానిదానికే ఎక్కువ విలవైనదని భగవాన్లకి తోచదు. ఓసారి ఓ మందుపార్టీలో అతిథులకోసం స్వయంగా యింటినుంచి వంటలు చేయించి తెప్పించి భోజనాలు పెట్టించిన ఓ మహానుభావుడ్ని 'మీ వంట ఏడిసినట్లుంది? చారు తగలేశారు! చారు పెట్టడం యిలా కాదు. అందులో కొత్తిమీర వేయకూడదు' అని కోప్పడ్డాడు. ఆ గృహస్థు 'కొత్తిమీర ఎందుకు వేయకూడదు? అది చేసిన అపరాధం ఏవిటి?' అని అడిగాడు. 'కరివేపాకు వేశాక కొత్తమీర వేయకూడదు. అది అంతే-' అన్నాడు భగవాన్లు. అప్పుడు అధికజ్ఞానం వలన కలిగే కష్టాల గురించి మరో డాక్టర్ మిత్రుడు యిలా అన్నాడు- 'తాగుబోతుకి తాగుడు ముఖ్యమా, భోజనం ముఖ్యమా? చారులో కొత్తిమీర వేశాడా కరివేపాకు వేశాడా అని వితర్కించే పరిస్థితిలో పార్టీలో మిత్రుడు వున్నాడంటే- ఆ పార్టీ ఏపార్టీ అయినా దెబ్బ తింటుంది. భోజన సౌఖ్యం యింటి వద్ద చూసుకోవాలి.' నీ అభిరుచులు నీ పెళ్ళానికి తెలుస్తయ్. కాకినాడ వంట బ్రాహ్మలకెలా తెలుస్తాయ్? ఎవరి వంట వాళ్ళది. నువ్వు నోరుమూసుకో' అన్నాడు డాక్టరు. భగవాన్లు 'వంటకి అగ్ని పరీక్ష చారు. చారు సింపిలాతి సింపిలనుకుంటారు మనవాళ్ళు. అక్కడే పప్పులో కాలేస్తున్నారు అంతా. సింపుల్గా

ఇన్‌స్పైర్ చేస్తుందో రాజమండ్రి కూడా అంతలా ఇన్‌స్పైర్ చేస్తుందని సరిపెట్టు కున్నాం. వీలయితే ఏమన్నా పాత పుస్తకాలు కొనుక్కోవాలని కూడా అనుకున్నాం. మా మిత్ర బృందంలో ఒకాయన బాబాజరదా వేస్తాడు. ఆయనకు బాబాజరదా టిన్ను దొరకడం లేదు. కొనుక్కోవాలని అనుకున్నాడు. మొత్తానికి రైలు దిగాం రాజమండ్రిలో. నవ్వుగారు జీపు తీసుకుని వచ్చాడు. తెల్లటి బట్టలు వేసుకుని అతను మల్లెపూవులా మెరిసిపోతున్నాడు. నవ్వుగారి బట్టతల మీద మా అందరి చిరునవ్వుల మిలమిలలు ప్రతిఫలించాయి. షేక్‌హాండ్లయ్యాయి. గేటు దగ్గర టిక్కెట్టు కలెక్టర్ విశాఖపట్నం టిక్కెట్లన్నీ పుచ్చేసుకుని-మీరు రాజమండ్రిలో బ్రేక్ జర్నీ చెయ్యడానికి వీల్లేదు, రూల్సు వప్పవు. మీ టిక్కెట్లన్నీ యిక్కడ దిగితే కాన్సిల్ అయిపోతాయి. రేపు మీరు మళ్ళీ విశాఖపట్నానికి టిక్కెట్లు కొనుక్కోవాలని నిర్మోహమాటంగా చెప్పేశాడు. అప్పుడు భగవాన్లు టిక్కెట్ కలెక్టరుతో వాదించాడు. తర్వాత నవ్వుగారి హోదా గుర్తు చేసి స్టేషన్ మాస్టరుతో భేటీ వేసుకున్నాడు. పానకంలో పుడకలాగ సరదాగా ఎంజాయ్ చెయ్యాలని వస్తే యీ టిక్కెట్ల న్యూసెన్స్ ఏవిటని మాకు అనిపించినా- యీ ఫ్రెండ్‌షిప్‌కి కేప్టెన్ భగవాన్లు గనక అతని చర్యలను మేమెవరూ ఖండించ సాహసించలేదు. టిక్కెట్ల సొమ్మంతా క్షవరం అయాక రైల్వేవారి రూల్సుని తిట్టుకుంటూ స్టేషన్ బయటకు నడిచాము. అలానడుస్తూండ గానే వాల్ పోస్టరు కనిపించింది. ఆ వాల్ పోస్టర్ 'బంగరుపాప' పాత సినిమాది. బి. యన్. రెడ్డి గారి దర్శకత్వం, పద్మరాజుగారి కథ, ఘంటసాల వారి సంగీతం, జమున జగ్గయ్యల జంట ఆ పైన యస్వీరంగారావు నటన చూసి తీరాల్సిందే నన్నాడు భగవాన్లు. పాత సినిమాల పిచ్చి అతనికి ఎక్కువ. నవ్వుగారు మమ్మల్నందర్నీ స్టూడియోకు తీసుకెళ్ళి ఫోటోలు తీయించాడు. తరవాత మంచి దర్జా హోటల్లో రెండు పెద్ద పెద్ద గదులు తీసుకున్నాడు. ఆ రాత్రి మహా శివరాత్రిలా అయింది. పాటలు పద్యాలు కబుర్లూ కాకరకాయలూ-భగవాన్లు పాట కచ్చేరీ రెండు పెగ్గులు బిగించాక రక్తి కట్టింది. మహమ్మదు రఫీ 'భూమ్మీద సుఖపడితే తప్పే లేదురా' అనే పాట పాడితే ఎలా వుంటుంది, యం. యస్. సుబ్బలక్ష్మి సైగాలు పాటపాడితే ఎలా వుంటుంది యిలాటి మిమిక్రీలన్నీ భగవాన్లు బాగా చేసి నవ్వించాడు. మనం బాగా నవ్వితే సగం యవ్వనం తిరిగి వచ్చినట్లుంటుంది.


ఉదయం పది గంటలు కావస్తూన్నా నిద్రలు తీశాం. అతికష్టం మీద లేచీలేవగానే గోదావరి స్నానాలకి వెళ్ళాలి అన్నారంతా. నడుచుకుంటూ వీధుల సోయగాలు తిలకిస్తూ గోదావరి ఒడ్డుకు చేరుకున్నాం. సూర్యభగవానుడు తన లేత కిరణాలతో గోదావరితల్లిని స్పృశిస్తున్నాడు. ఈ రేవు కాదని ఆ రేవు ఆ రేవు వద్దని యీ రేవు యిలా చాలా రేవులు తిరిగాక ఓ చోట ఖాళీగా ఎవరూ లేకుండా వుంది. అక్కడ దిగి తానాలు చేశాము. కాస్సేపు యీత లాడాము. ఇంతలో ఎవరో ఆడాళ్ళు వచ్చి బట్టలుతకడం మొదలు పెట్టారు. భగవాన్లు వాళ్లమీదకెళ్ళి రేవులో బట్ట లుతక రాదని కోపడ్డాడు. ఆమె యిటూ అటూ చూసి 'ఇది ఆడాళ్ల రేవు. సిగ్గులేదా మీ ముగ్గురు మగాళ్ళకి' అని కసిరింది. భగవాన్లు బిక్క చచ్చిపోయి 'ఖాళీగా వుందిగదా అని తెలియక వచ్చాం- మాదీ వూరు కాదు విశాఖపట్నం' అని చెప్పాడు. 'ఏ వూరయితేనేం బుద్ధి వుండాలి' అంది ఆవిడ. 'తప్పయిపోయిందమ్మా తప్పయి పోయింది' అని భగవాన్లు మరో పొరపాటు జరిగినందుకు యింత మొహం చేసుకున్నాడు.

స్నానాలయాక ఆ రోజు వచ్చిన పత్రికలన్నీ కొనుక్కుని చదువుకుంటూ రూములో దండిగా టిఫెన్లు పట్టించాం. భగవాన్లుకి మంచి తిండి పుష్టి వుంది. అతను హోటలు రూములో వున్నపుడు దాదాపు డ్రాయరుతోనే 'ఫ్రీ'గా వుంటాడు.

మమ్మల్నందర్నీ వూళ్ళో ఎక్కడో మారుమూల ఆడుతున్న 'బంగారుపాప' సినిమాకి లాక్కెళ్ళాడు. నవ్వుగారు జీపు యిచ్చారు.

ఆ హాల్లో అక్కడో శాల్తీ అక్కడో శాల్తీ అన్నట్లున్నారు. సినిమా ఫిల్ము చాలా పాతది. బొమ్మలు మసకలు మసకలుగా ఏ జన్మలోని సంగతో చూస్తున్నట్లుగా వున్నాయి. 'తకధిమి తకధిమి తోలుబొమ్మాదీని తమాష చూడరా తోలుబొమ్మా' అన్న పాట యస్. వి. రంగారావు మీద రాగానే భగవాన్లు తను కూడా గొంతు కలిపి ఆలాపన చేశాడు. కృష్ణ శాస్త్రిగారి పాటలు కాబోలు వూపేశాయి. సినిమాల స్వర్ణ యుగం తెలుపునలుపుల్లోనే వుందని అను కున్నాం. ఆ సినిమాని అడ్డం పెట్టుకుని వూళ్ళో ఆడుతున్న ప్రతి సినిమాని తిట్టుకున్నాం. సినిమాలన్నీ పాడైపోతున్నాయ్- యిప్పటి సినిమాలు చూస్తే వాంతి వస్తోంది. కుప్పి గంతులు, పిచ్చిపాటలు, వల్గరాతివల్గరు చేష్టలు- యీ సినిమాల్లో విలువలు ఎక్కడ చచ్చాయ్? మల్లీశ్వరిదాకా వెనక్కువెళ్ళి పాత సినిమాల్ని మెచ్చుకున్నాం. ఆ హాల్లో ఉదయం ఆట చూస్తున్నంతసేపు వెనక్కు వెనక్కు వెళ్ళి పోయాం. ఆ సినిమా మూలకథ సె లైప్ మారినర్, రచన జార్జి ఇలియట్ కాబోలు. చనిపోయిన నటుల గొంతుకలు వింటున్నపుడు ఒక రకమైన వినమ్రత భక్తిభావం లోపల్నుంచి పుట్టుకొస్తాయి. స్వర్ణయుగాలెపుడూ వెనక్కే వుంటాయి.

హోటలు ఖాళీ చేసి సామాన్లతో స్టేషన్ చేరుకున్నాం. మళ్ళీ విశాఖపట్నానికి టిక్కెట్లు తీసుకోవాల్సి వచ్చింది. భగవాన్లు యీపొరపాటు



కయ్యా అంటే ఆ వేళ వుదయం వాళ్ళ నాన్నగారి తద్దినంట.తద్దినానికి వంద రూపాయిలు ఖర్చవుతుంది. డ్యూటీ వేసుగుంటే ఎనభై రూపాయ్‌లన్నా టి. ఏ. డి. ఏ. వస్తాయి- మరో ఇరవై రూపాయిలు చేతిది పడినా తద్దినం ఫ్రీగా వచ్చినట్లే. ఇలా వేలికేస్తే మెడకి, మెడకి వేస్తే కాలికి ముళ్ళు వేస్తూ వుంటాడు. ఇన్ని చిక్కు ముళ్ళు వున్నాక ఎక్కడ బెడిసి కొట్టినా భగవాన్లు ప్లాను తల క్రిందులవుతుంది.

ఇలాటిప్లానే వేశాడు యీ మధ్య సెలవుల్లో. ఒక రోజు హాలిడే ఒక రోజు ఆదివారం. ఈ చివర్నుంచి ఆ చివరకి వెళ్తే దిగీ దిగగానే మర్నాడే మెయిలు ఎక్కెయ్యాలి. ఇంటివద్ద ఒక్కరాత్రి అన్నా గడపడానికి వీలుండదు. అంచేత- విజయ వాడ సెంటర్లో వుంది గనక అక్కడకు రమ్మని శ్రీమతిగారికి రాశాడు. చిన్న హానీమూన్ లాటిది అరేంజి చేసుకోవాలని సరదా పడ్డాడు. ముదిమికి ముచ్చట్లులావు అని వయసు పైబడుతున్న కొద్దీ మగాడు ఆడదాని మీద వాలిపోతూ వుండడం హెచ్చవుతుంది కొన్ని కేసుల్లో. అయితే ఆవిడకో చీర, తనకు కొత్త డ్రెస్సు- పూలూ పళ్ళూ కాయలూ సిద్ధం చేయమని తన ఆఫీసులో జూనియర్‌కి తగిలించి ఖర్చులకు పైకం ఫలానా వాళ్ళిస్తారు- వాళ్ళు మనకివ్వాలి- అని వసూలు చేయమన్నాడు. ప్రభుత్వ అధికారులు పెళ్ళానికి మిఠాయిలూ పూలూ కొని తీసుకెళ్ళాలన్నా కేంప్ క్లర్కునో ఆఫీసు ప్యూన్నో వాడుతూ వుంటారు. పన్లు యితర్లకి చెప్పడం ఒక బ్యూరో క్రెటిక్ దురల్వాటు.

అసలు జరిగింది మరొకటి-

భగవాన్లు శ్రీమతి భర్త రమ్మంటున్నాడు గదా అని కోడళ్ళకి కొడుకులకి మనవళ్ళకి యిల్లప్పగించి విజయవాడలో అప్పగారింటి కొచ్చింది.

అప్పగారు చెల్లెలికి చల్లగా అంటించింది.

'ఇదేవన్నా బాగుందిటే- యిన్నేళ్ళొచ్చి యీ వికారాలేవిటి మీకు? మనవల్నెత్తారు- పరాయింటికొచ్చినపుడు గది కావల్సొచ్చిందా?' అంది.

'గదేమిటి?' అంది భగవాన్లు శ్రీమతి..

'అయ్యగారు హానీమూన్‌కొస్తున్నారు. పందిరి మంచం గది అంతా రడీగా వుంచమన్నారు-' అని వాళ్ళ ఆఫీసులో జూనియర్ వచ్చి భగవాన్లు వదినగారికి చెప్పి వెళ్ళాడు.

'హానీమూనేవిటి?' అంది బుగ్గలు నొక్కుకుంటూ.

'అదేనమ్మా యిప్పటి కాలం వాళ్ళు మొగుడూ పెళ్ళాలు పెళ్ళయిన కొత్తలో నెళ్తారు, పాటలు పాడుకుంటూ గెంతులూ అవీ వేస్తూ-'

'అదెందుకొచ్చిందిపుడు?'

'ఏమోనమ్మా మీ ఆయన తెగ సరదా పడిపోతున్నాడట' అని అక్కగారు చెప్పింది. శ్రీమతిగారి కళ్ళు ఎర్రబడ్డాయి.

'అహో కథ అంతవరకూ వచ్చిందా? రానీ చెప్తాను', అంది అనుకూలవతి గుణవతి అయిన భార్య ఝాన్సీ లక్ష్మిలా అయిపోయి- 'గుర్రం' కత్తి ఒకటే తరవాయి.

తరవాత కథ???

తరవాత కథ నన్నడక్కండి. దీపావళి బాంబు మనవాడి ముఖం మీదే పేలింది. నేనలా అన్లేదంటాడు మెల్లగా శ్రీమతిని మంచి చేసుకోవాలని-

ఈ వయసుకి చిలకల పందిరి మంచం కావలసి వచ్చిందా? మంచిగంధమూ మల్లెపూలూ రెడీ చేసి వుంచాలా? ఇంకా నయం డాన్సు నేర్చుకుని చేతులు కాళ్ళూ తిప్పకుంటూ మీకు ఆహ్వానం పలకడానికి ప్లాటుఫారం మీదకు డాన్స్ చేస్తూ రమ్మన్నారు గాదు- అని చేటల్తో చెరిగేసింది.

ఇదంతా- యావత్తూ పూసగుచ్చినట్లు నాతో చెప్పకు ఏడిశాడు.

'మన ఆడవాళ్ళు రొమాన్సులకి పనికి రారండీ' అన్నా భగవాన్లని వోదారుద్దావనే వుద్దేశంతో.

'యాభై ఏళ్ళకే మనం అన్నీ వుడిగిపోయిన వాళ్ళలా కాటికేసి కాళ్ళు జాపి పడుకోవాలా?' అన్నాడు అతనికి వుడుకుమోతుతనంగా వుంది.

'ఏవీ అనుకోకండి. ఏదేనా హోటల్లో డబల్ రూమ్ తీసుగుంటే సరిపోను- బంధువుల యిళ్ళలో యిలాటి మర్యాదలు ఎలా జరుగుతాయి?

'ఆ మాట నిజవే- కాని హోటళ్ళకి రమ్మంటే మా ఆవిడ ససేమిరా రాదు.వచ్చినా ఏ పోలీసాళ్ళో అర్ధరాత్రి అపరాత్రి వచ్చి ఎవరూ దొరక్కపోతే మన్ని మోసుగుపోతారు. అది యింకా పెద్ద అవమానం?

'మీ ప్లానింగులోనే ఎక్కడో డిఫెక్ట్ వుంది.'

'యిన్నాళ్ళు కాపరం చేశాను దీని మనసు తెలుసుకోలేకపోయాను-' అన్నాడు తలొంచుగుని.

'అవమానం జరిగిందని ఆవిడ ఫీలయిపోతున్నపుడు సత్యభామ కాళ్ళమీద పడ్డట్లు స్వామివారు- మీరూ పడిపోవడమే-'

'అలా వీల్లేదండి. అదెప్పుడూ వాళ్ళ అక్కయ్య దగ్గరే కూర్చుని సన్నాయి నొక్కులు నొక్కుతూ వుంటుంది.'

'ఏం చేస్తాం మనకంట్రీలో పెళ్ళాన్ని ముద్దెట్టుకోడం కూడా అపరాధమే' అన్నన్నేను సానునయంగా.

భగవాన్లు విచారంగా వున్నాడు.

'పోనీ మీ ఆవిడ్ని ఇంగ్లీషు పిక్చరుకి తీసుకెళ్ళకపోయారా?'

ముద్దుల సినిమాలు చూపిస్తేనన్నా దారిలో కొస్తుందేమోనన్న ఆశతో-

భగవాన్లు తలాడించాడు-

'ఈ దేశాన్ని శంకరాచార్యులు కారల్ మార్క్సు పాడుచేశారండీ' అని లేచి వెళ్ళిపోయాడు.

## ఏం కారణం?

కొండల రెక్కలు ముండనం చేసి
రోడ్డులు రహదార్లు నిర్మిస్తున్నాడు
బండతనం చదునుపై భవనాలు కట్టి
బాహ్యాకాశపు అంచుల తీగలపై
'సరిగమ'లు పలికిస్తున్నాడు

పురులు విప్పుకుని పొరలు కప్పుకుంటున్న
'అహం'భావపు ఆలోచనలు దాటి
ఆవలకు 'అడుగు' వేయలేకపోతున్నాడు
వికృతాకారాల విషయవాంఛలు గడిచి
విశ్వమంతా తానయి 'వెలుగు
వెల్లువ' కాలేకపోతున్నాడు.

—'శ్రీవిరించి'